# చిరంజీవి జన్మదిన వేడుకల్లో సందడి

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 22.**

బుచ్చిరెడ్డిపాళెం: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు జొన్నవాడ సెంటర్‌లోని బుచ్చి మండల జనసేన కార్యాలయంలో ఘనంగా జరిగాయి.మండల నాయకుడు చిరమన సురేష్‌బాబు ఆధ్వర్యంలో జనసైనికులు వేడుకలు నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు.జొన్నవాడ ప్రసాద్, చెన్నారెడ్డి, సురేష్‌రెడ్డి కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిరమన సురేష్‌బాబు మాట్లాడుతూ.. చిరంజీవి సినీ రంగంలో సాధించిన విజయాలతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.కార్యక్రమంలో జనసైనికులు శేషు, రియాజ్, సిద్ధి సాయి, మనోజ్, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# రొంపిచర్ల ఎంపీడీవోకు. విధులు అంటే ఎంత నిర్లక్ష్యమో..

**.... సెలవు లేకుండానే ఆఫీసుకు. గైర్హాజర్ పట్టించుకోని ఎన్నికల ప్రక్రియ.. ఓటర్ల ప్రక్రియ . పర్యవేక్షణ లేకపోవడంతో కుస్తీ పడుతున్న. కింద స్థాయి అధికారులు పంచాయతీ అభివృద్ధి అధికారులు.**

**రొంపిచర్ల : పెన్ పవర్ ఆగస్టు 22**

చిత్తూరు జిల్లా. రొంపిచర్ల ఎంపీడీవో. మధుసూదన్ రెడ్డి. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా. ఉండడంతో ఎన్నికల ప్రక్రియ ఓటర్ల ప్రక్రియ సమయంలో. కింద స్థాయి అధికారులు పంచాయతీ అభివృద్ధి అధికారులు పడరాన్ని పాట్లు పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.. రాష్ట్ర ఎన్నికల సంఘం. పంచాయతీ ఎన్నికలు ఎంపీటీసీ, జెడ్పీటీసీ లో ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ఏర్పాట్లు ముమ్మనంగా చేపట్టింది ఇందులో భాగంగా. ఈనెల. 23వ తేదీ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి అదే కాకుండా ఈ నెల 22వ తేదీ శనివారం 23వ తేదీ ఆదివారం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓట్ల నమోదు పరిశీలించిన కార్యక్రమం నిర్వహించాలి.. ఈ ప్రక్రియ మొత్తం ఎంపీడీవో ఆధ్వర్యంలో జరగాలి. ప్రతి విషయం లాగిన్ ద్వారా పంపాలి లాగిన్ ద్వారా పంపేటప్పుడు ఓటిపి చెప్పాలి అయితే ఎంపీడీవో కార్యాలయానికి



రాకపోవడం. ఓటిపి కోసం పదేపదే పెద్ద సార్ కు ఫోన్ చేయాల్సిన రావడం సిబ్బందికి అధికారులకు కష్టతరంగా మారుతున్నది. అసలు ఇలాంటి సమయంలో ఎంపీడీవోకు సెలవు తీసుకునే అధికారం లేదు. అయినా ఎంపీడీవో ఏమీ పట్టించుకోకుండా ఆఫీసుకు రాకుండా ఇంటి వద్దనే ఉండడం విడ్డూరంగా ఉందని వాపోతున్నారు రొంపిచర్ల ఎంపీడీవో వారానికి నాలుగు రోజులే కార్యాలయంలో ఉంటారని. ప్రజలు బహిరంగంగా వ్యాకానిస్తున్నారు. ఈనెల 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం రోజున ఎంపీడీవో కార్యాలయానికి రాలేదని. ప్రజలు పేర్కొన్నారు. శనివారం రోజు ఎంత ముఖ్య కార్యక్రమైనా సారు ఆఫీస్ కు రాడని బహిరంగ చెబుతున్నారంటే సారు పనితీరు ఎట్లుందో తెలుస్తున్నది. ఎంపీడీవో రొంపిచర్లలో బాధ్యతలు స్వీకరించినప్పుడు నుంచి బొమ్మయ్య గారి పల్లి గ్రామ సచివాలయంలోనే నివాసం ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి. చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## చెంగాళమ్మ లే అవుట్ లో
# గుర్తు తెలియని మృతదేహం

**సూళ్లూరుపేట: పెన్ పవర్, ఆగస్టు 22**

సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని చెంగాళమ్మ లేఅవుట్ వెంచర్ వద్ద శనివారం గుర్తు తెలియని 35 ఏళ్ల కల మృతదేహం వెలుగులోకి వచ్చింది. మృత దేహం పై గాయాలు కనిపించాయి. మృతి చెందిన వ్యక్తిని బురద మట్టి లోపలకు తొక్కిపెట్టి ఉంచినకొందరు కంటపడి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ చెంచు బాబు తక్షణం స్పందించారు. సీఐ మురళి, ఎస్సై అజయ్ కుమార్ సహచర సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బురద మట్టి నుండి బయటకు తీసి నీటితో కడిగించే ఆనవాళ్లు గుర్తించారు. చనిపోయిన వ్యక్తి వివరాల కోసం, మృతి చెందడానికి కారణాలను తెలుసుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని నియమించారు. ఈ సంఘటనపై ఎస్సై అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు వెల్లడించారు.

## నూనెపల్లి పురపాలక ఉన్నత పాఠశాలలో
# ఘనంగా 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమం

**– ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**– పరిశుభ్రమైన, పచ్చని నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు**

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 22**

నంద్యాల పురపాలక సంఘం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూనెపల్లిలోని పురపాలక ఉన్నత పాఠశాల (మున్సిపల్ హైస్కూల్) ప్రాంగణంలో 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఫరూక్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, స్వచ్ఛతా కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా "పరిశుభ్రమైన నగరాలు – పచ్చని పల్లెలు" లక్ష్యంగా 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' ఉద్యమం

ముందుకు సాగుతోందని తెలిపారు . పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు స్వచ్ఛత, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, మనమందరం కలిసి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నంద్యాలను నిర్మించుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పీడీ వెంకట దాసు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉర్దూ డిఐ అస్ముద్దీన్, మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్ , మిద్దె ఉసేని, సుంకన్న,

గుద్దేటి వెంకటేశ్వర్లు , బ్యాంకు తిమ్మయ్య , జెపి , సాయిరాం రాయల్ , తోటరామయ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి , పద్మావతి ఉపాధ్యాయులు శాంత కుమారి , మూబినా, నాగరాజు, భరత్ రెడ్డి, ఆదిశేషయ్య మరియు మున్సిపల్ అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు , ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుణం తీర్చుకుంటాం

**దొరవారి సత్రం : పెన్ పవర్, ఆగస్టు 22**

ఇచ్చిన మాటకు కట్టుబడి బీసీ సామాజిక వర్గానికి తిరిగి34% శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేశారు.ఆయన తీసుకున్న నిర్ణయంపై బీసీ సామాజిక వర్గ నాయకులు దొరవారి సత్రం మండల టిడిపి కార్యాలయంలో శనివారం అభినందన సభ నిర్వహించారు. గత ప్రభుత్వ పాలకులు 34% శాతం రిజర్వేషన్ రద్దు చేసిన సంగతి తెలిసింది. ఆ సామాజిక వర్గం అని రంగాలలో ముందుకు వెళ్లడానికి తిరిగి పునరుద్ధరించిన రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయంగా చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో జీవో నెంబర్ 559,560లతో కథ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించి తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధులకు రాజకీయరంగంలో మంచి అవకాశాలు కల్పించేందుకు తిరిగి పునరుద్ధరించిన 34 రిజర్వేషన్ శాతం మీ అందరితో అవకాశాలు ఏర్పాటు తాయని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన రుణం తీర్చుకోవడానికి రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థుల విజయానికి కట్టుబడి పని చేస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, బీసీ సామాజిక వర్గ నేత లు మాజీ ఎంపీపీ ఇట్టికుంట రత్నయ్య, సంచి విజయ్ కుమార్, ఎస్ కే షబ్బీర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలి,
# దళిత క్రిస్టియన్ లో పైన దాడులను అరికట్టాలి

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్ట్22**

రౌండ్ టేబుల్ సమావేశం.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) సీఐటీయూ,డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల పెద్ద చర్చి ఎదురుగా రైదర్ మెమోరియల్ కమ్యూనిటీ హాల్ నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది,ఈ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు పుల్ల నరసింహులు అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కె.వి.పి.ఎస్ జిల్లా నాయకులు ఏసురత్నం, బాంసేపు నాయకుడు ప్రముఖ గుండె వైద్య నిపుణులు, క్రాంతి చైతన్య, ఏసు కృపా మినిస్ట్రీస్ ఫౌండర్ బ్రదర్ అందనం సుధాకర్, క్రిస్టియన్ జేఏసీ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి మన్యం జానయ్య, రిపబ్లిక్ ఆన్ పార్టీ అధ్యక్షులు లింగస్వామి, వైయస్సార్ నగర్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, వ్యవసాయ

కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిఐటియు పట్టణ కార్యదర్శి వెంకట లింగం, ముస్లిం జేఏసీ నాయకులు అబులైజ్, ప్రముఖ దైవజనురాలు హెప్సిబా, పి.డి. ఎస్.యు యుజిల్లా కార్యదర్శి రాంబాబు గారు, దళిత మహిళా సేన రాష్ట్ర అధ్యక్షులు రోజమ్మ, డివైఎఫ్ఐ పట్టణం కార్యదర్శి శివ,తదితరులు పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా,రాష్ట్రవ్యాప్తంగా దళిత క్రిస్టియన్స్ మీద దాడులు విపరీతంగా పెరిగాయని,దళిత క్రిస్టియన్లకు ఎస్సి హోదా ఉండకూడదని వివిధ మత సంస్థలు, దళితులను ఇబ్బంది పెడుతున్నాయని వారు అన్నారు, దళిత క్రిస్టియన్లకు స్మశానాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని ప్రభుత్వాలు పట్టించుకోకుండా దళిత క్రిస్టియన్ నన్ను అంటరాని వారిగా చూస్తున్నారని అన్నారు, అంతే కాకుండా అధికార పార్టీ నాయకులు సమాజంలో కులాలు లేవు, మతాలు లేవు , సమాజం అంతా బాగుందని వారు అంటున్నారు, కానీ మేము దళితుల సమస్యల పైన సర్వే చేస్తే వివిధ సమస్యలను బయటకు వచ్చాయని వారు అన్నారు,,దళిత కాలనీలో కాలువలు శుభ్రం లేదు డ్రైనేజీ వ్యవస్థ నీటుగా లేదని నెలల తరబడి కాలువలలో చెత్త తియ్యడం లేదని,దళితవాడలో టైఫాయిడ్,మలేరియా లాంటి జబ్బులు విలయ తాండవం చేస్తున్నాయని వారు ఉన్నారు, కాబట్టి దళితుల సమస్యల పైన వివిధ రూపాలలో కార్యక్రమాలు చేస్తున్నామని వారు అన్నారు,, ఈ నెల 24వ తేదీన సోమవారం రోజున దళిత సమస్యల పైన స్థానిక నంద్యాల కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడుతున్నామని వారు అన్నారు,దళితుల సమస్యలను జిల్లా వ్యాప్తంగా తీసుకొని పనిచేస్తున్నామని వారు అన్నారు, ఇంకా గ్రామాలలో అంటరానితనం ఉందని వారు తెలిపారు,

రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం.

1. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలి.
2. దళిత క్రిస్టియన్ల పైన దాడి దాడులు ఆపాలి.
3. అన్ని పట్టణ గ్రామాలలో జీవో నెంబర్ 1235 ప్రకారము దళితులకు స్మశాన వాటికలు కేటాయించాలి,
4. నంద్యాల జిల్లాలో దళితులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి.
5. అన్ని దళితవాడ లల్లో సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలి, కాలువలు శుభ్రం చేయాలి.

పై సమస్యల పైన నిరంతరంగా కలిసి వచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని, పోరాటం చేస్తామని వారు తెలిపారు,అదేవిధంగా ఈ సమస్యలు పరిష్కారాలు కాకపోతే చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా చేపడతామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ నాయకులు వైయస్సార్ నగర్ సామేలు, సిఐటియు అధ్యక్షులు గౌస్, సిఐటియు జిల్లా నాయకులు దర్శనం లక్ష్మణ్, సిఐటియు సీనియర్ నాయకులు తోట మద్దులు, దైవ సేవకులు పీటర్, యెహోవా షేమ్మ చర్చి దైవజనులు అనంద్, దైవజనులు మోహన్ బాబు యువ నాయకుడు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# స ర్ కార్యక్రమం పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**తిరుపతి: పెన్ పవర్, ఆగస్టు 22**

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నాయని,దీనిని దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన సమగ్రమైన ఓటర్ల జాబితా తయారీకిసర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లకు కలెక్టర్ వెంకటేశ్వర ఆదేశించారు. ఆయన శనివారం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో జరుగుతున్న ఓటర్ల జాబితా అభ్యంతరాలు, వినతులుపై తిరుపతి నియోజకవర్గంలోని జీవకోన, అంబేద్కర్ కాలనీ, బైరాగి పట్టెడలో జరుగుతున్న కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అదేవిధంగా, పేరూరు సచివాలయాన్ని కూడా సందర్శించి పరిశీలన తీరుపై ఆరా తీశారు. ఏ ఒక్క ఓటరు, ఓటు హక్కు కోల్పోకుండా రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకునేందుకు అధికారులు ఎక్కడ పొరపాట్లు చేయకూడదని దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన నో మ్యాపింగ్ కేసులు, అనమలీస్ కేసులు, తదితర వివరాలు పరిశీలించి కేసులు వారీగా పురోగతిపై సమీక్షించారు. మ్యాపింగ్ సాధ్యం కాని కేసుల్లో సంబంధిత ఓటర్ల నుంచి నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలను సేకరించాలని సూచించారు. ఏది ఏమైనా స ర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా లోటుపాట్లు జరగకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డివ్యూటీ మున్సిపల్ కమిషనర్ అమరయ్య, ట్రైన్ డివ్యూటీ కలెక్టర్ గీతాంజలి, తిరుపతి అర్బన్, రూరల్ తాసిల్దార్లు సురేష్ బాబు,జనార్దన్, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

## ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 23**

రాజంపేట పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఘనంగా సన్మానించారు.శనివారం నెల్లూరులోని మాజీ మంత్రి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు,ఉమ్మడి నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించి సాదర స్వాగతం పలికారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు నివాళు లర్పించిన డా.ఆర్. కన్నయ్య...

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 22**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు యువ సెక్యూరిటీ సర్వీసెస్ ఎండి డాక్టర్ ఆర్.కన్నయ్య ఘన నివాళులు అర్పించారు.శనివారం ఓజిలి మండలంలోని నెమళ్లపూడి గ్రామానికి చెందిన సగుటూరు మణికుమార్,మౌనిక దంపతుల కుమార్తె చైత్ర జన్మదిన సందర్భంగా వారు తమ సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆర్.కన్నయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారి చైత్ర ను ఆశీర్వదించి,ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటూ,ఉన్నత చదువులు చదివి, ఆమె తల్లిదండ్రులు లాగా సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు.

# ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

## మెగాస్టార్ చిరంజీవి సేవ కార్యక్రమాలే అందరికీ స్ఫూర్తి : పసుల నరేంద్ర యాదవ్

నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 22

ఆళ్ళగడ్డ తన అద్భుతమైన నటనతో తెలుగు సినీ ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన, కేంద్ర మాజీ మంత్రి, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఆళ్ళగడ్డ నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షులు పసుల నరేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి మొక్కలు నాటే కార్యక్రమం, గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ, ఈరోజు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించి, స్ఫూర్తి మదర్ హోమ్ అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి సమక్షంలోనే కేక్ కట్ చేసి చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆళ్లగడ్డ నియోజకవర్గం మెగా అభిమానులు, ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా మైలేరి మల్లయ్య పాల్గొన్నారు.

అనంతరం మెగా అభిమానులు మీడియాతో మాట్లాడుతూ 1978లో తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టి అంచెలంచెలుగా ఎదిగి ఎనలేని కీర్తి ప్రతిష్టలను, ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుని మెగాస్టార్ గా నిలిచారనీ. రక్తనిధి, నేత్ర నిధి ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకుని సమాజం పట్ల తన బాధ్యతను నెరవేరుస్తున్నారనీ. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సినీ ప్రేక్షకులను మరింతగా అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షునిగా పశువుల నరేంద్ర యాదవ్ ను నియమించినందుకు చిరంజీవి కి ధన్యవాదాలు తెలియజేసిన మైలేరి మల్లయ్య.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెగా అభిమానులు షేక్ జమాల్ బాషా, వేముల కోటి, రాచంశెట్టి చిన్న పెద్దయ్య, తులసి, కేశవ, గుర్రప్ప, దేవా ఆంజనేయులు, కొండపేట వీరయ్య, వెంకటసుబ్బయ్య, మెగా చైతన్య, కోరే వేణుగోపాల్, వెంకటరాముడు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేసులు నమోదు తప్పనిసరి :" జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్"

**తిరుపతి: పెన్ పవర్, ఆగస్టు 22**

ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపే నాణ్యతలేని, ఆహార పదార్థాలు, పానీయాలు అమ్మకాలు చేస్తే తగు చర్యలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఆర్ జగదీష్ హెచ్చరించారు. శనివారం తిరుపతి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో నడుపుతున్న పలు ఆహార పదార్థాల సరఫరా సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలుసుచి శుభ్రత సరిగా లేని పలు ఆహార పదార్థాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేశారు. గోల్డెన్ పంజాబీ ధాబా, హేమంత్ దాబా, మంజునాథ్ దాబా, లకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిసర ప్రాంతాల్లో హోటల్స్, రెస్టారెంట్స్, దా బాస్, టిఫిన్ సెంటర్లలో ఎక్కడైనా ప్రజలు ఆహార పదార్థాలు తిని అనారోగ్యానికి గురైతే చర్యలు చేపట్టడంతో పాటు, సీజ్ చేయడం జరుగుతుందని ముందస్తుగా హెచ్చరించారు.

## నీ ఆటలు సాగనివ్వం.. ఎక్కడ తిరగనివ్వం

# నీ నీచ రాజకీయాలు మాకు తెలియదా...?

## " సీనియర్ టిడిపి నేతరమేష్ నాయుడు"

**పెళ్లకూరు,పెన్ పవర్, ఆగష్టు 22**

ప్రజాభిమానం లేని నాయకుడవి నీవు నీ ఆటలు సాగనివ్వం.. నీ నీచ రాజకీయాలు మాకు తెలియదా! పోలీస్ అధికారులను, కూటమి నాయకులను విమర్శించే అర్హత లేని నాయకుడవు నీవు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు అంటూ పెళ్లకూరు మండల టిడిపి సీనియర్ నాయకుడు రమేష్ నాయుడు హెచ్చరించారు.వైకాపా నాయకుడు కూటమినేతలు, పోలీస్ అధికారులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు టిడిపి నాయకులు స్పందించి ఖండించారు. పత్రికా సమావేశంలో రమేష్ నాయుడు మాట్లాడుతూ నీ ఊహలను తల్లకిందులు చేస్తామని. మండలంలో ఎక్కడ ఏ కార్యక్రమాన్ని కొనసాగకుండా అడ్డుకోవడం తప్పదని హెచ్చరించారు. డి.ఎస్.పి ని విమర్శించే స్థాయి నీకు ఉందా అనేది ఓసారి ఆలోచించుకోవాలని, పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి నెలల సుబ్రహ్మణ్యం నీలాంటి వారిపై చర్యలు తీసుకోవాలనుకుని ఉంటే నీవు బయట తిరిగే వాడివే కాదని అన్నారు. చట్టం తన పని తాను చేసుకో పోతుందే కానీ, నిబంధనల విరుద్ధంగా , శాంతి భద్రతలకు పరిరక్షణకు పోలీసులు పరిపాలన సాగుతుందని వెల్లడించారు. నీవు మహా నాయకుడివి అయిపోదామని కలలు కంటూ, పెళ్లకూరు మండలంలోని పంచాయతీల్లో గెలిచేద్దామన్న కోరిక భ్రమగానే మిగిలిపోతుందని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడు అన్న కల, కలగాని మిగిలిపోతుందని మీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన2.0 లో రెండు సీట్లే గెలుస్తాయని ఎద్దేవా చేశారు. మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి చైతన్య కృష్ణారెడ్డి కామిరెడ్డి ఉకృత, మతిస్థిమితం లేనివిమర్శలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సంచి. కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి శిరసనం బేటి. చైతన్య కృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పేరం. రమేష్ నాయుడు, స్వర్ణముఖి ఆనకట్ట చైర్మన్ దామెర. ప్రసాద నాయుడు, పేరం. మధు నాయుడు, సిద్దుల నాయుడు, మురళీకృష్ణారెడ్డి, గాలి. రమేష్ నాయుడు, నర్రావుల.లోకేష్ నాయుడు, దువ్వూరు.రాకేష్ రెడ్డి, పునబాక. పోలయ్య, గోపాల్ రెడ్డి, రాపూర్. పరుశురాం, ఎం.రవి, తాళారెడ్డి.యుగంధర్, మారాబత్తిన. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు--

## మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించాలి--

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 22**

వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షోరాణ్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి ప్రారంభం కానున్న నేపథ్యంలో నిమజ్జన తేదీలు, మార్గాలను ముందుగానే ఖరారు చేయాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. నిమజ్జన మార్గాల్లో రహదారి గుంతలను పూడ్చి, విద్యుత్ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నంద్యాల చిన్న చెరువు వద్ద ఐదు నిమజ్జన పాయింట్లు ఏర్పాటు చేసి, లైటింగ్, పారిశుధ్యం, తాగునీరు, జనరేటర్లు, అగ్నిమాపక పరికరాలు, ఈతగాళ్లు, పడవలు, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవలకు జీసీహెచ్‌ను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. విగ్రహాల సంఖ్య, నిమజ్జన ప్రదేశాలపై సమగ్ర సమాచారం సేకరించి భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.
ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ కాలుష్యరహిత వినాయక చవితి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని ఆపలేరు

## " వైకాపా రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి"

**పెళ్లకూరు,పెన్ పవర్, ఆగష్టు 22**

కూటమి పాలకులు, తెర వెనుక నుండి అధికారులకు ఆదేశిస్తున్న కనిపించని నాయకులు ఎన్ని అడ్డంకులు, అవరోధాలు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో గుడ్ మార్నింగ్ కార్యక్రమం ఎక్కడ ఆగిందో అక్కడి నుంచి కొనసాగిస్తామని కరాఖండిగా వెల్లడించారు. గత రెండు రోజుల క్రితం సామరస్యంగా పునబాక గ్రామంలో చేపట్టిన గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేయడం, కార్యకర్తలను భయాందోళనకు గురిచేసి, కొందరిపై కేసులో పెట్టడం వారి అవినీతి పాలనకు నిదర్శనంగా ఉందన్నారు. టిడిపి నాయకులు ఆదేశాలను చిరసావహిస్తూ పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో పనిచేస్తున్న ఓ అధికారి అజ్ఞాతంలో ఉంటూ పోలీసులను వైకాపా కార్యకర్తలపై ప్రతీకార చర్యలు తీసుకోవాలని ఆదేశించడం వారి అవినీతి పాలనకు నిదర్శనంగా ఉందని దుయ్యపట్టారు. సూళ్లూరుపేటలో నివాసముంటున్న ఓ పారిశ్రామికవేత్త వైకాపా నాయకులపై కక్ష సాధింపు చర్యలుమానుకోవాలని హెచ్చరించారు. పలుమార్లాల్లో, పలువురితో, సమస్యల సృష్టించిన జగన్మోహన్ రెడ్డిఆదేశాలతో పార్టీ విజయానికి ఏ పోరాటానికైనా సిద్ధమేనని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల టౌన్ 20,23 వ వార్డులలో వైభవంగా 'ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

- ప్రజల ముంగిటకే కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి
- హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 22**

కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని 20 మరియు 23 వ వార్డ్ లలో నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్ పక్కన ఉన్న పరిసర ప్రాంతాలలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, ఉపాధి, మరియు మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. నంద్యాలలో చంద్రన్న సంక్షేమ పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి నంద్యాల ప్రజలు పూర్తి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్, గుద్దేటి వెంకటేశ్వర్లు, సుంకన్న, మిద్దె ఉసేని, సాయిరాం రాయల్, బ్యాంకు తిమ్మయ్య , జెపి, తోటరామయ్య స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

**తొలగించిన ఓట్ల కంటే చేర్చిన ఓట్లు ఎక్కువా..?**
**ఓటర్ల జాబితా సవరణపై అనుమానాలు.. అధికారుల వివరణ కోసం ఎదురుచూపులు**

**బుచ్చి పెన్ పవర్, ఆగస్టు 22:**

బుచ్చి మున్సిపాలిటీలో ఓటర్ల జాబితా సవరణ వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనే కాకుండా స్థానిక ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఓట్ల తొలగింపు, కొత్త ఓట్ల చేర్పు ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. అసలు ఓటర్ల జాబితాలో ఏం జరిగింది? ఎవరి ఓట్లు తొలగించారు? కొత్తగా ఎవరెవరి పేర్లు చేర్చారు? ఏ ప్రాతిపదికన ఈ మార్పులు చేపట్టారు? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.ప్రత్యేకంగా తొలగించిన ఓట్ల కంటే కొత్తగా చేర్చిన ఓట్ల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోందన్న ఆరోపణలు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ ఆరోపణలు వాస్తవమా? లేక రాజకీయంగా చేస్తున్న ఆరోపణలేనా? అన్నది అధికారిక గణాంకాలు, సంబంధిత రికార్డులు వెలుగులోకి వచ్చిన తర్వాతే స్పష్టమవుతుంది.

ఓటర్ల జాబితా సవరణపై ప్రశ్నల వర్షం

ఓటర్ల జాబితా సవరణ అనేది సాధారణ ప్రక్రియ కాదు. ప్రతి ఓటు వెనుక ఒక పౌరుడి ఓటు హక్కు ఉంటుంది. అందువల్ల ఒక ఓటును తొలగించాలన్నా, కొత్తగా చేర్చాలన్నా నిర్దిష్ట నిబంధనలు, ఆధారాలు, పరిశీలన ప్రక్రియ ఉండాల్సిందే.

ఈ నేపథ్యంలో బుచ్చిలో ప్రస్తుతం వినిపిస్తున్న ప్రశ్నలు అనేకం.

ఏ కారణంతో పాత ఓట్లను తొలగించారు?

తొలగించిన ఓటర్ల పూర్తి జాబితా ఎక్కడ ఉంది?

కొత్తగా ఎన్ని ఓట్లు చేర్చారు?

కొత్త ఓట్ల నమోదుకు ఏ ఆధారాలను పరిశీలించారు?

ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల ఓట్ల విషయంలో ఏ విధమైన పరిశీలన జరిగింది?

ఇంటి నంబర్లు, చిరునామాలు, వయస్సు, ఇతర వివరాలను ఎలా ధృవీకరించారు?

ఒకే చిరునామాలో అనుమానాస్పదంగా ఎక్కువ పేర్లు నమోదయ్యాయా?

తొలగింపులు, చేర్పులపై అభ్యంతరాలు వచ్చినట్లయితే వాటిని ఎలా పరిష్కరించారు?

ఈ ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాల్సి ఉంది.

తొలగింపు ఒక వైపు.. చేర్పులు మరో వైపు

# బుచ్చి మున్సిపాలిటీలో ఓట్ల లెక్కలపై కలకలం..!

ప్రస్తుతం వివాదానికి ప్రధాన కేంద్రబిందువుగా మారిన అంశం "తొలగించిన ఓట్లు ఎన్ని? చేర్చిన ఓట్లు ఎన్ని?" అన్నదే.

ఓటర్ల జాబితా సవరణలో సాధారణంగా మరణించిన వ్యక్తులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారు, డూప్లికేట్ నమోదులు లేదా అర్హత లేని నమోదులను తొలగించే ప్రక్రియ ఉంటుంది. అదే సమయంలో అర్హత పొందిన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడం జరుగుతుంది.

కానీ ఈ ప్రక్రియలో ఏవైనా అసాధారణ మార్పులు చోటుచేసుకున్నాయన్న అనుమానం ఉంటే.. వాటికి సంబంధించిన గణాంకాలను ప్రజల ముందుంచడం అధికార యంత్రాంగం బాధ్యతగా మారుతుంది.

మొత్తం తొలగింపులు మొత్తం చేర్పులు కారణాల వారీగా తొలగింపులు కొత్తగా నమోదైన ఓట్లు అభ్యంతరాలు పరిష్కరించిన దరఖాస్తులు వంటి వివరాలు వెల్లడిస్తే పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఓటర్ల జాబితా వెనుక అసలు పరిశీలన ఎలా జరిగింది?

ఓటర్ల జాబితా తయారీ లేదా సవరణ సమయంలో క్షేత్రస్థాయిలో జరిగే పరిశీలన అత్యంత కీలకం. ఇంటింటి పరిశీలన జరిగిందా? సంబంధిత దీూలు లేదా ఇతర సిబ్బంది ఏ విధంగా వివరాలు సేకరించారు? సేకరించిన సమాచారాన్ని పైస్థాయి అధికారులు ఎలా ధృవీకరించారు? అన్నదీ ప్రజలకు తెలియాల్సిన అంశమే.

ప్రత్యేకంగా ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే చిరునామాలో ఉన్నాయా? ఇళ్ల నంబర్లలో మార్పులు ఉన్నాయా? ఒక ఇంటి నంబర్‌కు అనేక కుటుంబాలు లేదా అసాధారణ సంఖ్యలో ఓట్లు నమోదయ్యాయా? వంటి అంశాలపై సాంకేతికంగా, భౌతికంగా పరిశీలన జరిగిందా అన్నది కూడా తేలాల్సి ఉంది.

రాజకీయ ఆరోపణలకే పరిమితమా? లేక వాస్తవాలున్నాయా?

ఓటర్ల జాబితాపై ఆరోపణలు రావడం కొత్త విషయం కాదు. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీకి ఓటర్ల జాబితా అత్యంత కీలకమైన అంశం. అందుకే చిన్న మార్పు కూడా రాజకీయంగా పెద్ద చర్చకు దారితీస్తుంది.

అయితే ఆరోపణలను వాస్తవాలుగా పరిగణించే ముందు సంబంధిత అధికారుల వద్ద ఉన్న అధికారిక గణాంకాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో అనుమానాలను కేవలం రాజకీయ ఆరోపణలుగా కొట్టిపారేయకుండా.. వాటిపై అధికారికంగా వివరణ ఇవ్వడం కూడా అవసరం.

"అనుమానం ఉన్నప్పుడు రికార్డులు మాట్లాడాలి.. ఆరోపణలు కాదు" అన్న విధంగా పూర్తి వివరాలను ప్రజల ముందుంచితేనే ఈ వ్యవహారంపై నెలకొన్న సందేహాలకు తెరపడుతుంది.

ప్రజలకు తెలియాల్సిన వివరాలు

బుచ్చి మున్సిపాలిటీలో ఓటర్ల జాబితాపై చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు కింది వివరాలను స్పష్టంగా వెల్లడిస్తే మరింత పారదర్శకత ఏర్పడే అవకాశం ఉంది:

1. సవరణకు ముందు ఉన్న మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత?
2. తొలగించిన ఓట్లు మొత్తం ఎన్ని?
3. తొలగింపులకు కారణాలేమిటి?
4. కొత్తగా చేర్చిన ఓట్లు ఎన్ని?
5. కొత్త ఓట్ల నమోదుకు వచ్చిన దరఖాస్తులు ఎన్ని?
6. తిరస్కరించిన దరఖాస్తులు ఎన్ని?
7. డూప్లికేట్ లేదా ఇతర కారణాలతో తొలగించిన నమోదులు ఎన్ని?
8. అభ్యంతరాలు ఎన్ని వచ్చాయి? వాటిపై తీసుకున్న చర్యలేమిటి?
9. తుది ఓటర్ల జాబితా ఏ తేదీన, ఏ విధంగా ప్రచురించారు?
10. జాబితా సవరణకు సంబంధించిన అధికారిక రికార్డులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా?

ఈ వివరాలు బహిరంగం అయితే ఆరోపణలకు వాస్తవాల ఆధారం ఉందా? లేక అపోహలేనా? అన్నది సులభంగా తేలిపోతుంది.

అధికారుల వివరణ కోసం ఎదురుచూపులు

ప్రస్తుతం బుచ్చి మున్సిపాలిటీలో ఓట్ల వ్యవహారంపై పలు వర్గాలు అధికారుల వివరణ కోరుతున్నాయి. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిబంధనల ప్రకారమే జరిగితే.. ఆ వివరాలను అధికారికంగా వెల్లడించడంలో ఎలాంటి సందేహాలకు తావుండదని స్థానికులు అంటున్నారు.

అదేవిధంగా, ఏదైనా తప్పిదం జరిగినట్లు తేలితే దాన్ని సరిదిద్దేందుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఓటర్ల జాబితా కేవలం ఒక ప్రభుత్వ రికార్డు కాదు.. ప్రజాస్వామ్య ఎన్నికలకు అది పునాది. ఒక్క అర్హులైన ఓటరు పేరు అన్యాయంగా తొలగించబడినా, అర్హత లేని పేరు జాబితాలో చేరినా.. అది ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని ప్రభావితం చేసే అంశంగా మారుతుంది.

కొసమెరుపు :

బుచ్చి మున్సిపాలిటీలో ప్రస్తుతం వినిపిస్తున్న ఆరోపణలపై అధికారిక గణాంకాలు వెలుగులోకి రావాల్సి ఉంది. తొలగించిన ఓట్ల సంఖ్య, కొత్తగా చేర్చిన ఓట్ల సంఖ్య, మార్పులకు కారణాలు, పరిశీలన ప్రక్రియ వంటి అంశాలపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలు వెల్లడిస్తేనే అసలు వాస్తవం బయటపడుతుంది. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఆరోపణలు నిరాధారమైతే అధికారిక గణాంకాలతో వాటిని ఖండించాల్సిన బాధ్యత కూడా అధికారులదే.

ప్రజల సందేహాలకు సమాధానం ఇవ్వడం ద్వారా మాత్రమే ఈ వివాదానికి ముగింపు పలకవచ్చు.

బుచ్చిలో ఇప్పుడు అందరి దృష్టి అధికారుల వివరణపైనే..

అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే..

"తొలగించిన ఓట్ల కంటే చేర్చిన ఓట్లు ఎక్కువా..? అయితే ఎందుకు..?" అన్నదానిపై స్పష్టత రావలసిన అవకాశముందని.. రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గుంటకట్టలో ప్రజా సమస్యకు పరిష్కారం

**ఐచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 22.**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో, డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో దామరమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని గుంటకట్ట ప్రాంతంలో కాలువ పూడికతీత పనులు చేపట్టారు.కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించడంతో పాటు, అందులో నుంచి వచ్చిన మట్టిని వృథా చేయకుండా అస్తవ్యస్తంగా ఉన్న మట్టి రోడ్డును మెరుగుపరచడానికి వినియోగించారు.ఒక పని... రెండు ప్రయోజనాలు!కాలువకు శుభ్రత ప్రజలకు మెరుగైన రహదారి.ప్రజల సమస్యలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేస్తూ పరిష్కారాలు చూపించడం ప్రజా ప్రతినిధుల బాధ్యత. ఆ దిశగా గుంటకట్ట ప్రాంతంలో చేపట్టిన ఈ పని ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమంగా నిలిచింది.ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మాత్రమే కాదు... ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను పరిష్కరించే పనితీరే నిజమైన ప్రజాసేవకు నిదర్శనం.గుంటకట్ట అభివృద్ధి... దామరమడుగు అభివృద్ధి!మాటలకంటే చేతలు... హామీలకంటే అభివృద్ధి

# ప్రజల పక్షాన నిలవాలి..

## రాజకీయ లబ్ధి కోసం జర్నలిజాన్ని ఉపయోగించొద్దు

**- జర్నలిస్టులు నిజాయతీగా పనిచేస్తే ఎల్లప్పుడూ అండగా ఉంటాం: కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**
**- మంచి చేస్తే మంచి అని చెప్పే మనసు.. తప్పు చేస్తే చూపించే ధైర్యం ఉండాలి**
**- జర్నలిస్టులు చెప్పే ప్రతి వార్త నిజమని ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు విశ్వసించేలా పనిచేయాలి మహిళలపై వ్యక్తిగత విమర్శలు, బురదజల్లే ప్రయత్నాలకు జర్నలిస్టులు సహకరించొద్దు**

**నెల్లూరు పెన్ పవర్ ఆగస్టు 22.**

రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా, జర్నలిస్టులు ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు కోరి ప్రజల పక్షాన నిలవాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరులో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (అపజఫ్)', 'ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీ బి జె ఏ ) ఉమ్మడి జిల్లా స్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాజకీయాల్లోకి నిజమైన సేవా భావంతో వచ్చే ప్రజాప్రతినిధులు కూడా ఉంటారని, కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా పనిచేసే నాయకులను జర్నలిస్టులు గుర్తించాలని ఎమ్మెల్యే అన్నారు. 'మీరందరూ ప్రజల వాణిని ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చేరవేసే వారధిలా ఉండాలి. అంతేగానీ ఏదో ఒక రాజకీయ నాయకుడి లబ్ధి కోసం పని చేయకూడదు. ఒకరికి మేలు చేయడం కోసం మరొకరిపై అనవసరమైన అపవాదులు వేసే ధోరణి సరైనది కాదు. మంచిని మంచి అని చెప్పే మనసు, చెడును ఎత్తిచూపే ధైర్యం జర్నలిజంలో ఉండాలి. మీరు ఒక వార్త రాశారంటే అది నిజం అనే నమ్మకం ప్రజల్లో, అధికారుల్లో కలగాలి' అని పేర్కొన్నారు.

మహిళల గౌరవాన్ని కాపాడాలి

సమాజంలో మహిళలకు ఎంతో మర్యాద ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తుచేశారు. రాజకీయాల్లో లేదా ప్రజాజీవితంలో ఉన్న మహిళలపై వ్యక్తిగత విమర్శలు చేయడానికి, వారిపై బురదజల్లడానికి కొందరు చేసే ప్రయత్నాలకు జర్నలిస్టులు ఎట్టిపరిస్థితుల్లోనూ సహకరించవద్దని సూచించారు.

కోవూరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు రోజూ తనకు ఎన్నో సమస్యలపై వాట్సాప్‌లో సమాచారం పంపుతుంటారని, వాటిని పరిశీలించి జాయింట్ కలెక్టర్, కలెక్టర్, ఎస్పీ స్థాయి అధికారులకు పంపి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నానని ఎమ్మెల్యే చెప్పారు. అయితే దురదృష్టవశాత్తు ఇలా పంపే వాటిల్లో కొన్ని అవాస్తవాలు కూడా ఉంటాయని అన్నారు. సమాజ హితం కోసం నిజాయతీగా పనిచేసే జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.

# పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ శాంతకుమారి

**- మందుల నిల్వలు, వార్డులు, ల్యాబ్ రిజిస్టర్ల క్షుణ్ణ పరిశీలన**
**- రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తూ అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశం**

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 22**



గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువకావాలని, ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని తిరుపతి జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ శాంతకుమారి సూచించారు. శనివారం పెళ్లకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి, పలు విభాగాలను తనిఖీ చేశారు.

**రిజిస్టర్లు, మందుల నిల్వల పరిశీలన**

సందర్శనలో భాగంగా ఆస్పత్రిలోని మందుల గది , ఇన్‌పేషెంట్ వార్డులు మరియు ప్రయోగశాలను పరిశీలించారు. ల్యాబ్‌లో రికార్డులను, రోగుల వివరాలను పొందుపరిచిన రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి అవసరమైన మందుల నిల్వలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుజాత, సిహెచ్ శివారెడ్డి మరియు ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆళ్ల హరి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి




**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 22,**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలో అడుగుపెట్టి తన కృషి, పట్టుదల, అంకితభావంతో దేశంలోని అత్యున్నత గౌరవాలలో ఒకటైన పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకునే స్థాయికి ఎదిగిన చిరంజీవి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.ఒక కుటుంబంలో పెద్ద కుమారుడు ఎలాబాధ్యతాయుతంగా ఉండాలో, జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఎలా ఉండాలో చిరంజీవి గారి జీవితాన్ని చూసి నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. కింద స్థాయి నుంచి పైకి వచ్చిన ఆయన ప్రయాణం నేటి యువతకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.సినీ నటుడిగా మాత్రమే కాకుండా సమాజ సేవకుడిగా కూడా చిరంజీవి విశిష్టమైన సేవలు అందించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. రక్తదాన ఉద్యమం, నేత్రదాన కార్యక్రమాల ద్వారా వేలాది మందికి స్ఫూర్తినిచ్చారని, సమాజానికి ఉపయోగపడాలనే తపన ఆయన వ్యక్తిత్వాన్ని మరింత గొప్పదిగా నిలబెట్టిందని అన్నారు. నటనలో, నాయకత్వంలో, వ్యక్తిత్వ వికాసంలో రానున్న తరాలకు చిరంజీవి మార్గదర్శకుడిగా నిలుస్తారని పేర్కొన్నారు.

# రోడ్డు బాగోలేదనే మాట వినిపించకుండా చేస్తాం.. త్వరలో రూ.16 కోట్ల పనులకు టెండర్లు

- స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంత్రి నారాయణ గారు ప్రకటించిన రూ.45 కోట్లలో భాగంగా రోడ్లకు రూ.16 కోట్లు
కాజానగర్ పార్కును వీపీఆర్ ఫౌండేషన్ సాయంతో అభివృద్ధి చేస్తామని హామీ ముస్లిం మహిళల కోసం జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తాం
- షాదీ మంజిల్ పనులను రూ.15 లక్షల ఎంపీ ల్యాడ్స్‌తో ప్రారంభిస్తామని హామీ
- కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి స్థానిక ఎన్నికల్లో ఆదరించాలని పిలుపు

**ఐచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 22.**

బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రకటించిన రూ.45 కోట్లలో భాగంగా రూ.16 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు త్వరలో టెండర్లు పిలుస్తామని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఏ రోడ్డు బాగోలేదనే మాట వినిపించకుండా అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. శనివారం స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాజానగర్‌లో పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా కాజానగర్‌లోని పార్కును శుభ్రం చేయడంతో పాటు, దానిని వీపీఆర్ ఫౌండేషన్ సాయంతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పరిశుభ్రతను జీవన విధానంలో భాగం చేసుకోవాలి

నెలలో మూడో శనివారం మాత్రమే స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సరిపోదని ఎమ్మెల్యే అన్నారు. మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన పరిసరాలను కూడా అదే విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర2047 సంకల్పంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రతతో పాటు ప్రజల రోజువారీ జీవన విధానంలో శాశ్వతమైన మార్పు తీసుకురావడమే దీని లక్ష్యమన్నారు.

ప్రతి కుటుంబం తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేయాలని సూచించారు. సాధ్యమైన చోట కంపోస్టింగ్‌ను ప్రోత్సహించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. నీరు, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని చెప్పారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సరైన విధంగా నిర్వహించాలని, అవసరమైతే ఇంటి ముందు చెత్త తొలగింపు కోసం మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

రెడ్యూజ్, రీయూజ్, రీసైకిల్ ( ఆర్ ఆర్ ఆర్) విధానాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అవసరం లేని వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, ఉపయోగించగల వస్తువులను మళ్లీ వినియోగించడం, రీసైకిల్ చేయగల వ్యర్థాలను సరైన విధంగా రీసైకిల్ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెత్తను సమస్యగా కాకుండా, సరైన నిర్వహణతో వనరుగా మార్చుకోవచ్చని, ఇదే వేస్ట్ టూ వెల్త్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో ముందుగా స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర లక్ష్యానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.

వీపీఆర్ ఫౌండేషన్‌తో ఉర్దూ పాఠశాల అభివృద్ధి

వీపీఆర్ ఫౌండేషన్ సహకారంతో అభివృద్ధి చేస్తున్న కాజానగర్ ఉర్దూ పాఠశాలను కూడా ఎమ్మెల్యే సందర్శించారు. స్థానిక మహిళలు తమ పిల్లలకు 9వ, 10వ తరగతి వరకు చదివే అవకాశం కల్పించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరగా, ఆయన వెంటనే స్పందించి అంగీకరించారని తెలిపారు. వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో పాఠశాల ఎదురుగా ఉన్న స్థలాన్ని కొనుగోలు చేసి అందజేశారని, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయని చెప్పారు. దీంతో ఇకపై ముస్లిం మైనారిటీ విద్యార్థులు 8వ తరగతితోనే చదువు ఆపేయాల్సిన అవసరం ఉండదన్నారు. అలానే కాజానగర్‌లోని పార్కును వీపీఆర్ ఫౌండేషన్ సాయంతో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. స్థానిక ముస్లిం మహిళల అభ్యర్థన మేరకు వారు వ్యాయామం చేసుకునేందుకు జిమ్ పరికరాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రూ.16 కోట్లతో రోడ్లకు త్వరలో టెండర్లు

బుచ్చిరెడ్డిపాళెంలో ఇటీవల ప్రారంభించిన నూతన మున్సిపల్ కార్యాలయం ప్రస్తుతం ప్రజలకు సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రూ.2 కోట్ల నిధులు దుర్వినియోగం కావడంతో భవన నిర్మాణ పనులు పునాదులకే పరిమితమయ్యాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4 కోట్లతో రెండేళ్లలోనే మున్సిపల్ కార్యాలయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి నారాయణ గారు బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి రూ.45 కోట్లు ప్రకటించారని చెప్పారు. ఇందులో భాగంగా రూ.16 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు టెండర్లు పిలవబోతున్నామని తెలిపారు. ఇలా ఒకేసారి రూ.16 కోట్లతో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఏ రోడ్డు బాగోలేదనే మాట వినిపించకుండా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కాజానగర్‌లో ప్రస్తుతం కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

షాదీ మంజిల్ పనులకు ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.15 లక్షలు బుచ్చిరెడ్డిపాళెం షాదీ మంజిల్ నిర్మాణానికి రూ.50 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అంశంపై న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ గారికి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అజీజ్ తో కూడా మాట్లాడినట్లు చెప్పారు. స్థానికుల కోరిక మేరకు ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా, ముందుగా ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.15 లక్షలతో షాదీ మంజిల్ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈలోగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైతే అన్ని సదుపాయాలతో పనులను పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

స్థానిక ఎన్నికల్లో కూటమికి మద్దతు ఇవ్వాలి

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత బుచ్చిరెడ్డిపాళెంలో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనకు ఉన్న తేడాను ప్రజలే బేరీజు వేసుకోవాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం ప్రజలు చైతన్యవంతులని తాను అనేక సందర్భాల్లో చెప్పానని, ఆ నమ్మకాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చూపించి కూటమికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# రెవెన్యూ ఉద్యోగులకు మెగా ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్ 22:**

రెవెన్యూ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించగలరని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అన్నారు. గుంటూరు నగరంలోని బీఆర్ స్టేడియంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వీఆర్వో స్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ల వరకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పని ఒత్తిడిలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1,600 మంది రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిపి 3,000 మందికి పైగా ఈ శిబిరం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు భూ సమస్యలు, రైతాంగ సమస్యలు, పింఛన్ల పరిష్కారం తదితర అంశాల్లో తీవ్ర పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ సహా 8 ప్రధాన ఆరోగ్య విభాగాల్లో పరీక్షలు నిర్వహించేందుకు 33 మంది నిపుణులైన వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందస్తుగా ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వైద్యం పొందేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఆర్డీఓ శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల నుంచి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

# సృజనాత్మకతకు శిక్షణతో మహిళలకు ప్రోత్సాహం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 22,**

మహిళలు తమలోని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను ఒడిసిపట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్వయం సహాయక సంఘాల మహిళలకు సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎకో క్రాఫ్ట్స్, ఫైన్ ఆర్ట్స్‌పై వర్క్‌షాప్ జరిగింది. నారీ వస్త్ర ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సుష్మ 70 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మహిళల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పర్యావరణహిత వస్తువుల తయారీ, కళాత్మక ఉత్పత్తుల రూపకల్పన వంటి అంశాల్లో శిక్షణ పొందడం ద్వారా ఇంటి వద్దే ఉపాధి అవకాశాలనుసృష్టించుకోవచ్చన్నారుస్వయం సహాయక సంఘాల మహిళలు శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి స్వయం ఉపాధికి మార్గాలు వేసుకోవాలన్నారు. తయారు చేసిన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ కల్పించడం, మార్కెట్ అవసరాలు, ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించడం ద్వారా ఆదాయాన్నిపెంచుకోవచ్చన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులతో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందిస్తున్న శిక్షణ, ప్రోత్సాహకాలు, స్వయం ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గుంటూరు నగరాన్ని

## స్వచ్ఛ గుంటూరు గా తీర్చిదిద్దుతాము అదనపు కమిషనర్ ఐ.కిషోర్.

**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 22,**

శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్ని శుభ్రం చేసి, మొక్కలు నాటి తదుపరి ఉద్యోగులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరాన్ని స్వచ్ఛ, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందుకు గృహాలలో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను తడి పొడిగా శాస్త్రీయంగా వేరు చేసి ప్రజారోగ్య కార్మికులకే ఇవ్వాలన్నారు. వ్యర్థాలను రోడ్ల మీద, డ్రైన్లు, ఖాళీ స్థలాల్లో వేయవద్దని, అలా వేసినచో దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలియచేశారు. నగర ప్రజలు తమ ఇంటి చుట్టు ప్రక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా నగర ప్రజలకు ప్లాస్టిక్ వాడుట వలన కలిగే అనర్థాలను వివరించి, వాటిని వాడకుండా చేయాలన్నారు. ప్రస్తుతం నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పై నిషేధం ఉన్నదని, కావున ప్రజలు వ్యాపారస్తులు సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడరాదనీ తెలియచేశారు. అలాగే నగర ప్రజలు పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది కూడా తమ తమ విభాగాలలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలియచేశారు.కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, ఉపా సెల్ పిఓ సింహాచలం, ఏడిహెచ్ శాంతి, మేనేజర్ బాలాజీ బాషా, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### పద్మభూషణ్, పద్మ విభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి

# 71వ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 22:**

నరసరావుపేటలో మెగా యూత్ ఫోర్స్ చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శనివారం స్థానిక కూరగాయల మార్కెట్ సెంటర్‌లోని మదర్ తెరిసా విగ్రహం వద్ద జన్మదిన కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు.

అలాగే చిరంజీవి సూచించిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని, మదర్ తెరిసా విగ్రహం స్థాపించి 20 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడు జిల్లా ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అద్దేపల్లి ఆనందబాబు, మిరియాల వెంకటసుబ్బమ్మ మాట్లాడుతూ చిరంజీవి తన నటనతో అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది మంది అభిమానుల అభిమానాన్ని సంపాదించడమే కాకుండా, వారిని సేవా కార్యక్రమాల వైపు మళ్లించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదాన సేవలను అందిస్తూ వేలాది మంది ప్రాణాలను కాపాడారని కొనియాడారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్ల పంపిణీ ద్వారా ప్రజలకు అండగా నిలిచారని, సినీ కార్మికుల సంక్షేమం కోసం సినీ పరిశ్రమలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

సినీ రంగంలో విశిష్ట సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్, పద్మ విభూషణ్ పురస్కారాలతో సత్కరించిందని పేర్కొంటూ, భారతరత్న పురస్కారానికి చిరంజీవి అన్ని విధాలా అర్హుడని, కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రదానం చేయాలని అభిమానుల ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన ఈశ్వర్ రాయల్ వినూత్న భక్తిని చాటుకున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామివారి ఆలయానికి మెట్ల మార్గంలో పొర్లుదండాలు చేస్తూ కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మెగాస్టార్ చిరంజీవి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని భక్తి, విశ్వాసాలతో కూడిన ప్రత్యేక విధానంలో చాటుకున్న ఈశ్వర్ రాయల్‌ను ఆలయానికి వచ్చిన భక్తులు, అభిమానులు అభినందించారు.

మార్కెట్ సెంటర్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో కృష్ణంశెట్టి గోవిందరావు, ధమలం కొండలు, జూపల్లి కోటేశ్వరావు, కనకం కిషోర్, గుప్తా శ్రీకాంత్, సంక నాగరాజు, వలిశెట్టి నరసింహారావు, ఉల్లి చంటి, దొడ్డి వినయ్, గోపి, బీమా సాంబయ్య, రామాంజనేయులు, రామస్వామి, పాలిసెట్టి శ్రీనివాస్, సిద్ధయ్య, ఇన్నయ్య, పోతంశెట్టి రాము, భాను, చింత నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, అభిమానుల ఉత్సాహం నరసరావుపేటలో పండుగ వాతావరణాన్ని తలపించాయి.

## నరసరావుపేటలో ఘనంగా

### చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, పెన్ పవర్ ఆగస్టు 22:**

పద్మ విభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను శనివారం నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి చిరంజీవి చిత్రపటానికి పూలమాలలు వేసారు. అనంతరం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, మెగా అభిమానులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు చిరంజీవి సినీ రంగంలో అగ్రస్థానాన్ని అందుకోవడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలు, నేత్రదాన ఉద్యమాలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. చిరంజీవి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ జనసేన నాయకులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆక్స్‌ఫర్డ్ ఐఐటి స్కూల్‌లో ఘనంగా నేరాలపై అవగాహన సదస్సు..

### టౌన్ సి.ఐ. రమేష్‌కు అభినందనలు.

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 22 :**

పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన 'ఆక్స్‌ఫర్డ్ ఐఐటి స్కూల్' వేదికగా పదవ తరగతి విద్యార్థినుల కోసం నేరాలపై అవగాహన సదస్సు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ). పి. రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ..నేటి ఆధునిక కాలంలో బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు.

సైబర్ క్రైమ్స్ పట్ల తీసుకోవాల్సిన అప్రమత్తత.

పోక్సో చట్టం మరియు బాలికల హక్కులపై అవగాహన.జీవితంలో విద్యార్థినులు పాటించాల్సిన రక్షణ జాగ్రత్తలపై విలువైన సూచనలు చేశారు.సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలోనూ, బాలికల రక్షణలోనూ సి.ఐ. రమేష్ అందిస్తున్న సేవలు ఎనలేనివని పాఠశాల యాజమాన్యం కొనియాడింది.ఈ సదస్సు సందర్భంగా విద్యార్థినులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆయనకు 10వ తరగతి విద్యార్థినులు మరియు పాఠశాల మేనేజ్‌మెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మహమ్మద్ అస్లామ్ మరియు షాహీన, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అలాగే 10వ తరగతి విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో

### రోగులకు పండ్ల పంపిణీ.. ఘనంగా మెగా అభిమానుల సేవా కార్యక్రమం

**మచిలీపట్నం, పెన్ పవర్, ఆగస్టు 22**

సేవలోనే నిజమైన ఆనందం ఉందని నిరూపిస్తూ మచిలీపట్నంలో మెగా ఫ్యాన్స్ మరోసారి తమ మంచి మనసు చాటుకున్నారు. ఆంధ్రాజోన్ జనసేన కన్వీనర్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ ప్రెసిడెంట్ బాస వాసు మరియు చిరంజీవి యువత ప్రెసిడెంట్ ధారాపురెడ్డి శ్రీరామ్ ల సహకారంతో, మెగా అభిమానుల ఆధ్వర్యంలో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. కొరియర్ శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగింది.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని రోగులను పలకరించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్నవారికి అండగా ఉండటమే మెగా అభిమానుల అసలైన లక్ష్యమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ ఇంచార్జ్ వడ్డి చిరంజీవి, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బాషీ, రామ్ చరణ్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ పోతన రాజా, టౌన్ వైడ్ రామ్ చరణ్ సెక్రటరీ అర్సీ బబ్లుతో పాటు తులసి, మూర్తి, మెహరాజ్ తదితర మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థినులకు సైబర్ భద్రత, ఆరోగ్యంపై అవగాహన.

**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, ఆగస్టు 22 :**

ఎడ్లపాడు సెయింట్ ఆన్స్ ఆర్ట్స్ & సైన్స్ ఉమెన్స్ కాలేజీలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం సైబర్ నేరాలు, మహిళల భద్రత మరియు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) బి. సుబ్బానాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థినులు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల్లో జరిగే మోసాలు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని భరోసా కల్పించారు.సదస్సులో భాగంగా విద్యార్థినుల ఆరోగ్యంపై వైద్య నిపుణులు ప్రత్యేక అవగాహన కల్పించారు. డాక్టర్ కె. తేజస్విని బాలికల ఆరోగ్యం, గైనిక్ హైజీన్ (స్త్రీ జననేంద్రియ పరిశుభ్రత) ప్రాముఖ్యతను వివరించగా.. డాక్టర్ వై. మధులత విద్యార్థినులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, సమస్యలు వాటిని సానుకూల దృక్పథంతో ఎలా అధిగమించాలనే అంశాలపై దిశానిర్దేశం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల ప్రీతి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా, కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బోడి రామసుబ్బారావు, కార్యదర్శి మనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.మహిళలు, విద్యార్థినుల్లో సైబర్ భద్రత,శారీరక-మానసిక ఆరోగ్యం పట్ల చైతన్యం తేవడంతో పాటు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని రోటరీ ప్రతినిధులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం

**గూడూరు,పెన్ పవర్,ఆగస్టు 22**

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకంఅభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా గూడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' పథకం, పెన్షన్ల పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందని నాయకులు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్.ఏ. బేగ్, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి యారా ప్రసాద్, గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ బేతాళ స్వామి, యూనిట్ ఇన్‌చార్జి గొరిపర్తి రాజబాబు, శిలం పవన్ కళ్యాణ్, బత్తిన సాయి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సిమెంట్ మైనింగ్ వద్ద కాచవరం రైతుల ధర్నా

### – ఉద్యోగాలు ఇవ్వాలి.. ఇళ్లకు నష్టం కలిగించే మైనింగ్ నిలిపివేయాలి – ఇళ్లు కొనుగోలు చేస్తే ఇళ్లను ఇచ్చేందుకు సిద్ధమని రైతుల వెల్లడి

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 22 :---**

కాచవరం గ్రామ పరిధిలోని శ్రీ సిమెంట్ మైనింగ్ ప్రాంతం వద్ద రైతులు శనివారం ఆందోళనకు దిగారు. తమ భూములను సిమెంట్ యాజమాన్యానికి ఇచ్చే సమయంలో గ్రామానికి చెందిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ పిల్లలకు భూములు లేక, ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.మైనింగ్ కార్యకలాపాలు గ్రామానికి కేవలం 100 మీటర్ల దూరంలోనే జరుగుతున్నాయని రైతులు ఆరోపించారు. మైనింగ్ కారణంగా ఇళ్లకు పగుళ్లు ఏర్పడి, ఇళ్లు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇళ్లకు భద్రత లేకుండా పోయిందని, కుటుంబాలతో కలిసి భయాందోళనలో జీవిస్తున్నామని పేర్కొన్నారు.మైనింగ్‌ను తక్షణమే నిలిపివేయాలని, లేకపోతే తమ ఇళ్లను కూడా యాజమాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తమ ఇళ్లు, తీసుకునేందుకు యాజమాన్యం ముందుకు వస్తే అందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తమ గ్రామంలోని యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని రైతులు అన్నారు. భూములు ఇచ్చిన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఉద్యోగాలు కల్పించకుండా, మరోవైపు మైనింగ్ కార్యకలాపాలతో తమ ఇళ్లకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రైతులంతా మైనింగ్ గేట్ వద్ద టెంట్ ఏర్పాటు చేసుకుని ధర్నా కొనసాగిస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. యాజమాన్య ప్రతినిధులు తమ వద్దకు వచ్చి సమస్యలపై మాట్లాడే సమయంలో దురుసుగా మాట్లాడారని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మైనింగ్ వల్ల ఇళ్లకు జరుగుతున్న నష్టంపై అధికారులు తక్షణమే పరిశీలన జరిపి, బాధిత రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. గ్రామ యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు, మైనింగ్ వల్ల ఇళ్లు దెబ్బతింటున్న అంశంపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగాలు కల్పించాలి.. ఇళ్లకు నష్టం కలిగించే మైనింగ్‌ను నిలిపివేయాలి.. లేదా తమ ఇళ్లను కూడా కొనుగోలు చేసి తమను గ్రామం నుంచి తరలించాలని కాచవరం రైతులు స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ధర్నా విరమించేది లేదని తెలిపారు.

## రోహిణి డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాలపై పోలీసుల అవగాహన సదస్సు

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 22 :**

చిలకలూరిపేట : పట్టణంలోని రోహిణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ((డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణ సీఐ పి. రమేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై హజరత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే యువత డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందోలు పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్ల కు ,అనుమానితులకు కౌన్సెలింగ్ నిర్వహించిన...

### ఎస్ ఐ కె మాధవరావు...

**బాపట్ల:( పెన్ పవర్) ఆగస్టు 22**

చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు అనుమానితులకు శుక్రవారం రాత్రి చందోలు పోలీసులు లు కౌన్సెలింగ్ నిర్వహించారు.స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కౌన్సెలింగ్‌లో, ఎవరూ ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దని హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో జీవనం సాగించాలని, పాత కేసులకు సంబంధించి పోలీసుల విచారణకు సహకరించాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు.